



# రసజ్ఞ

మాణిక్యాల శ్రీనివాసరావు

దొండపండులాంటి పెదాలకు లిప్‌స్టిక్‌తో మరింతగా మెరుగు లద్దుకుంటోంది కావ్య. చక్కటి చీరకట్టుతో పాటు బంగారు నగలను అలంకరించుకుని ముస్తాబవుతోంది.

''వెళ్ళీ వెళ్ళగానే తీసేసేవేగా ఇంత కష్టపడి అలంకరించుకుంటున్నావు'' అంది కావ్య అత్త, చక్కని తన మేన కోడల్ని ఆటపట్టిస్తూ.

''ఛీ పో ఆంటీ!'' అంది కావ్య సిగ్గుల మొగ్గయిపోతూ.

''అతివకు అతి చొరవ అనర్థం జాగ్రత్త సుమీ'' అంది కావ్య స్నేహితురాలు.

''మొగుడు మాట వినాలంటే పక్కమీద చక్కని చాక చక్యం ప్రదర్శించాలి'' పక్కకి పిలిచి మెల్లిగా చెప్పి ''అబ్బా ముహూర్తం దగ్గర పడుతోంది కానివ్వండ్రా!'' హడావుడి చేసింది బామ్మ.

అందాల వీణలా వుంది కావ్య. ఆ వీణలోని ప్రతి తంత్రీ మీటబడేందుకై తహతహలాడుతోంది. చేతిలో పాలు, మోములో మురిపాలు, నడుములో నాజూకు, నడకలో వయ్యారం, ఎదలో పొంగు, రెపరెపలాడుతున్న కొంగు, అమృతంలో నిండిన అధరాలు, సిగ్గుతో ఎరుపెక్కిన చెక్కిళ్ళు, సొగసైన కళ్ళు, సోకైన ఒళ్ళు... గుమ్మం వరకూ అందరితో కలిసి వచ్చిన ఆమె అక్కడే ఆగిపోయింది.

''భయంగా ఉంటే చెప్పు మేమూ లోపలి కొస్తాం'' అంది కావ్య స్నేహితురాలు.

''యాపిల్ పండులా వున్నాడని ఒక్క రోజులోనే నమిలి మింగేయకే'' అంటూ లోనికి నెట్టి తలుపు వేశారు.

సిగ్గుతో అలాగే తలవంచుకు నిలబడింది కావ్య. వినయ్ వచ్చి చేయి పట్టుకుని తన నడుము మీద చెయ్యివేసి తీసుకెళ్ళి పరుపు మీద కూర్చోబెడతాడని అనుకొంది. కానీ అలా జరగకపోయేటప్పటికి ఓరగా తలతిప్పి చూసింది.

మంచానికి చివరగా ఈ లోకంతో సంబంధం లేనట్టు కూర్చుని వున్నాడు వినయ్.

తన అందం మీద తనకే సందేహమొచ్చింది కావ్యకి. 'తనంటే ఇష్టం లేదా?' అనుకొంది మనసులో.

'తనే దగ్గరకెళ్ళి పలకరిస్తే అతి చొరవ అవుతుందేమో? చక్కటి మల్లెల పాన్పు, అందాల రాశి అయిన భార్య ప్రక్కనుంటే చూపులు వేరే దిక్కుకి వెళ్తాయా? అసలు కాలేజీలో నేనంటే ఎంతమంది

పడిచచ్చే వారు. నాన్నగారు తన మిత్రుడికిచ్చిన మాట నెరవేర్చుకునేందుకు నన్ను ఈ బుద్దూకిచ్చి కట్టబెట్టారు' తనలో తాను పరిపరివిధాల ఆలోచిస్తూ వుంది.

వినయ్ కూడా అందగాడే. ఆరడుగుల ఎత్తులో, చామన చాయరంగుతో, చక్కటి పర్సనాలిటీతో చూసేవారిని ఇట్టే ఆకట్టుకుంటాడు. నాలాగే తనకీ టెన్షన్‌గా వుందేమో? నేను రావడం తను గమనించలేదేమో... అనుకుంటూ తన రాకను తెలియపరిచేందుకై మెల్లిగా దగ్గింది. అయినా స్పందన రానందుకు ఆమెకు చిరాకన్పించింది.

మెల్లిగా వినయ్‌ని సమీపించింది. ఎదురుగా వచ్చేటప్పటికి లేచి నిల్చున్నాడు. అతని ముఖంలో ఆదుర్దా, భయం, టెన్షనూ... తలవంచుకున్నాడు.

'ఆ పని చేయవలసింది నేను' మనసులో కోపంగా అనుకొని పాలగ్లాసు అందించింది. తీసుకుని కంగారుగా మొత్తం తాగేసి ''అయ్యో! సారీ మీకు మిగల్చడం మర్చిపోయాను'' అన్నాడు.

'ఈరోజు మన మొదటి రాత్రి అనే విషయమే మర్చిపోయావు.. ఇదెంత విషయం' అనుకొంది మనసులో.

''సరే కావ్య! నాకు నిద్రొస్తోంది'' అని పడుకున్నాడు.

రాత్రంతా రకరకాల ఆలోచనలతో నిద్రపోకుండానే గడిపేసింది కావ్య. అమ్మలక్కల మాటలకు చిరునవ్వును సమాధానంగా ఇస్తూ, తన పడకటింటి బాధను తనలోనే దాచుకుంది కావ్య.

బంధువుల హడావుడి అయిపోయింది. పగలంతా ముక్తసరి మాటలతో సరిపెట్టాడు వినయ్. మళ్ళీ రాత్రవుతుందనగానే ఈ రాత్రి ఎలా గడుస్తుందో అని కావ్యకు, ఈ రాత్రి ఎలా ఫేస్ చేయాలా అని వినయ్‌కు ఒకటే టెన్షను.

'వినయ్ ఎవర్నైనా ప్రేమించాడా? అందుకే నాతో ముభావంగా ఉంటున్నాడా? మాట్లాడదామంటే ఏకాంతంగా కలవడం లేదే' ఆలోచిస్తోంది కావ్య.

రాత్రి భోజనాలు ముగించి పడక గదిలోకి చేరారిద్దరూ. పడుకునేందుకు సిద్ధమయ్యాడు వినయ్.

''నాకోసం కొద్దిగా టైమ్ స్పెండ్ చేస్తావా?'' అడిగింది కావ్య.

''నేనా! దేని గురించి'' కొంత భయంతో కూడిన స్వరంతో అడిగాడతను.

''నాకు స్పష్టమైన సమాధానం కావాలి. నేనంటే మీకు ఇష్టం లేదా?'' చెమరుస్తున్న కళ్ళను కన్పించనీయకుండా ప్రశ్నించింది.

''అలా అని నేననలేదే'' ముక్తసరి జవాబిచ్చాడతను.

అతని సమాధానంలోని కొద్దిపాటి పాజిటివ్‌నెస్‌కి హేపీ ఫీలవుతూ- ''మరెందుకలా ప్రవర్తిస్తున్నారు?'' అంది.

అతను మౌనంగా ఉండిపోయాడు.

కొంతసేపటికి మళ్ళీ ఆమె అడిగింది...

''నాకు సమాధానం చెప్పండి. మీ మనసులో ఏముందో అదే చెప్పండి. మన మాటల్లోను, పనుల్లోను నిజాయితీ వుండాలి. ముసుగు మాటున మౌనం మనకు పరిష్కారం కాదు. నా ఉద్దేశ్యంలో మీరిచ్చే సమాధానమే ఈ సమస్యకు పరిష్కారాన్ని వెతుకుతుంది'' అంది.

ఆమె అడిగిన తీరుకు అతను నిజాయితీగా ఉన్న విషయాన్ని చెప్పాలనుకున్నాడు. ఆమె ప్రతిస్పందన ఎలా వుంటుందోనని మధనపడ్డాడు. తనలోని ఆ రుగ్మతను చెప్పడం ఆరంభించాడు.

''నాకసలు పెళ్లి ఇష్టం లేదు. నాకు పెళ్ళంటేనే భయం. ఎందుకో నాకూ స్పష్టంగా తెలియదు. ఎప్పటికప్పుడు మావాళ్ళ ప్రపోజల్‌ని వాయిదా వేస్తూ వచ్చాను. కానీ ఇప్పుడు మాత్రం పట్టుబట్టి జరిపించారు. ఇలా రోజు రోజుకు నాలో పెళ్ళిమీద, పెళ్ళాం మీద అయిష్టత పెరుగుతూ నాలో అశాంతి పెరుగుతూ వుంది. ఈ విషయాలన్నీ మా వాళ్ళకి చెప్పలేను. ఎవ్వరితోనూ పంచుకోలేను'' అంటూ కళ్ళనీళ్ళ పర్యంతమయ్యాడు వినయ్.

నిశ్చేష్టురాలయింది కావ్య. మెదడు మొద్దుబారినట్టు అయింది. కొద్దిసేపటికి తేరుకుంది. ఆమెకొక విషయం గుర్తుకువచ్చింది వినయ్‌లో వున్న ఈ రకమైన ఫోబియాను 'గామో ఫోబియా' అంటారని. ఈ విషయాన్ని ఒక్క డాక్టరుగారికి వివరించింది. తన సందేహం నిజమే అయింది. కౌన్సిలింగ్ ద్వారా మామూలుగా మారిపోతారు. కానీ ముందుగా తానే ప్రయత్నించి అతనిలో మార్పు తెచ్చి తనకు అనువుగా మలుచుకోవాలనుకుంది.

ముందుగా అతనిని ఓదార్చింది. మంచిగా మాటల్లో దింపి ''కేవలం చిన్న విషయం గురించి బెంబేలెత్తిపోయి ఇలా వుండటం ఎందుకు? మనం ఫ్రెండ్లీగా వుంటూ అన్ని విషయాలూ డిస్కస్ చేసు




## శిల్పా ఆవేదన

**ఇండస్ట్రీకొచ్చి పదేళ్ళయినా ఇంకా తరగని అందంతో అందర్నీ కట్టిపడేస్తోంది శిల్పాషెట్టి. మొన్నమొన్నటి వరకూ విదేశాల్లో సుడిగాలిలా తిరిగొచ్చిన శిల్పాషెట్టికి ఇపుడు 28ఏళ్లు. మే రెండోవారం నుంచి జూన్ నెలాఖరు వరకూ జోహాన్నెస్‌బర్గ్ నుంచి కేన్స్, అక్కడినించి దుబాయ్, దుబాయ్‌నించి బెంగుళూరు తిరిగిన శిల్పా సుదీర్ఘవిరామానంతరం ముంబైకెళ్ళింది. అందర వరల్డ్‌తో సంబంధాలున్నాయంటూ తన తల్లిదండ్రుల్ని పోలీసులు ఇంటరాగేట్ చేయడం తనకెంతో బాధ కలిగిందంటోంది. 'మేమెక్కడికీ వెళ్ళిపోలేదు. మాకు ముంబైలో సొంత ఇల్లుంది. నేను పనిచేసేది ఇక్కడే. వివాదాలకు దూరంగా ఉండే కుటుంబంమాది' అంటూ ఆవేశంగా బదులిచ్చింది. దుబాయ్‌లో చికిత్స చేయించుకుంటున్న తల్లి దగ్గరికి వెళ్ళి వచ్చిన శిల్పా చాలా ఆవేశంగా ఉంది.**

## చర్చనీయాంశం

కొన్ని చిత్రాలు హీరోయిన్స్‌కి రెమ్యూనరేషన్ పెంచేసుకోవడానికి ఫీడ్‌బ్యాక్‌గా ఉపయోగపడతాయి. కరీనా కపూర్ ఇప్పుడీ జాబితాలో చేరింది. సూరజ్ బర్జాత్యా చిత్రం 'మై ప్రేమ్‌కీ దీవానీ హూ'తో అందరి మనసులు దోచుకున్న కరీనా ఇప్పుడు నిర్మాతలకి కొరకరాని కొయ్యిలా మారిందిట. కరీనాతో కొత్త సినిమా తీయాలని సంకల్పించిన కరణ్‌జోహార్ ఇప్పుడు ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నట్టు తెలిసింది. పారితోషికం విషయంలో కరీనా మొండివైఖరి దీనికి కారణంగా భావిస్తున్నారు. ఇప్పుడామె మణిరత్నం, దీపామెహతా చిత్రాలతో పాటు సంజయ్‌లీలా భన్సాలీ కొత్త చిత్రం 'బాజీరావ్ మస్తానీ'లో కూడా నటిస్తోంది. ఇదిలా ఉంటే కరీనా నటిస్తున్న ద్విభాషా చిత్రం 'బ్లాక్'నుంచి వైదొలుగుతున్నట్టు బిగ్‌బి ప్రకటించడం చర్చనీయాంశమైంది.



కుంటూ సరదాగా వుందాం. మీ ముఖంలో దిగులు అనేది కన్పించకూడదు'' అంది.

'కేవలం చిన్న విషయం' అనే మాట అతని మీద చాలా ప్రభావం చూపించింది. 'నేను గోరంతను కొండంతగా చేసుకున్నానా?' అనుకున్నాడు.

వినయ్ కావ్యకు బాగా దగ్గరైపోయాడు. స్నేహంగా వుండటం అలవాటు చేసుకున్నాడు. కావ్యకు కావల్సింది అదే. ఇట్లాంటి విషయాలు రాద్ధాంతం చేసుకునేకంటే తెలివిగా పరిష్కరించుకుంటేనే మంచిది అన్నది ఆమె ఆలోచన.

లంచ్ పూర్తయ్యాక ఏకాంతంగా కూర్చున్నారిద్దరూ. ''మీ మగవారి గురించి నేను ఓ కామెంట్ చెప్తాను, తర్వాత మా గురించి నువ్వు ఓ కామెంట్ చెప్పాలి'' అంది కావ్య అతన్ని మాటల్లో దింపాలనే ఉద్దేశ్యంతో.

''ముందయితే నువ్వు చెప్పు తర్వాత నేనూ ట్రై చేస్తాను'' అన్నాడు.

''ఎర్లీ మ్యారేజ్ పేరెంట్స్ ఎంజాయ్, టైమ్‌లీ మ్యారేజ్ కపుల్స్ ఎంజాయ్, లేట్ మ్యారేజ్ నెయ్‌బర్స్ ఎంజాయ్ అని మా ఫ్రెండ్స్ చెబుతూండేవారు. ఎలా వుంది'' అడిగింది కావ్య.

ఇద్దరూ హాయిగా నవ్వుకున్నారు.

''సరే! ఇప్పుడు నేను చెప్తాను'' చొరవగా కల్పించుకున్నాడు వినయ్.

అతని చొరవకు ఆమె సంతోషపడింది.

''పద్దెనిమిదేళ్ళ వయసులో ఆడది ఫుట్‌బాల్ లాంటిది. అప్పుడు ఇరవై రెండు మంది మగాళ్ళు వెంటాడుతుంటారు. ఇరవై ఎనిమిదేళ్ళ వయసులో బాస్కెట్‌బాల్ లాంటిది. అప్పుడు పదిమంది మాత్రమే వెంటాడుతుంటారు. ముప్ఫయి ఎనిమిదేళ్ళ వయసులో గోల్ఫ్‌బాల్ లాంటిది. ఒక్క మగాడే మిగులుతాడు. నలభై ఎనిమిదేళ్ళ వయసులో టేబుల్ టెన్నిస్ బాల్ లాంటిది. వెంటాడే వారు ఉండరు సరికదా ఇద్దరు మగాళ్ళు ఒకడి వైపునకు మరొకడు తోసేస్తూ వుంటారు. ఎలా వుంది'' అడిగాడు వినయ్.

'అమ్మో! పర్లేదు సానపడితే షైన్ అవుతావ్' మనసులో అనుకుంది కావ్య.

సాయంత్రం పడకగదికి చేరారిద్దరూ. అతని మాటల్లోను, చేతల్లోను ఫోబియా లేకుండా చేయాలని ఆలోచిస్తూంది ఆమె.

''అలా మౌనంగా వుండకపోతే ఏవైనా మాటలు చెప్పొచ్చుకదా'' అన్నాడు చొరవగా వినయ్.

అతని చొరవ ఆమెకు ముచ్చటనిపించింది.

''వినయ్! నేను అందంగా వుంటానా?'' గోముగా అడిగింది కావ్య.

''చాలా...'' అన్నాడతను.

''ముద్దొస్తున్నానా?'' కావ్య ప్రశ్న.

''ఊఁ...'' అన్నాడతను.

''నాకు నువ్వు కూడా ముద్దొస్తున్నావు అందుకే'' అంటూ అతని నుదుటిపై గట్టిగా ముద్దు పెట్టుకుంది కావ్య.

అతనిలో ఏదో ప్రకంపనం మొదలైంది. ఆ విషయాన్ని కావ్య పసిగట్టింది. ఇప్పటికిది చాలు అనుకుంది.

మర్నాడు 'భూమి' వీక్లీ చదువుతూ కనిపించాడు వినయ్. తనకిష్టమైన వీక్లీ కూడా అదే. ఏ కాలమ్ చదువుతున్నాడా అని క్యూరియాసిటీతో వెనగ్గా వెళ్ళి

చూసింది కావ్య. 'అల్లరి చేద్దాం' చదువుతున్నాడ తను. 'ఈ బుద్ధాకి ఇంత సీనుందా?' అనుకుంది.

కావ్యను చూడగానే నవ్వుతో విష్ చేశాడు వినయ్.

''వినయ్! నీకు ఇందులో బాగా నచ్చే కాలమ్ ఏదీ?'' అడిగింది కావ్య.

''అన్నీనూ... బట్ 'అల్లరి చేద్దాం' సరదాగా వుంటుంది'' అన్నాడు.

''ఇంకా ఏయే కాలమ్స్ చదువుతావు'' అడిగింది.

''మొత్తం చదువుతాను'' అన్నాడు.

''అయితే నీకో టెస్ట్. నేను బుక్కు మొత్తం చదువుతాను. ఇందులో మన యూత్ తప్పనిసరిగా చదివి ఎడ్యుకేట్ కావాల్సిన శీర్షికలు వున్నాయి. ఏమిటో చెప్పు. ఇప్పుడేకాదు, బాగా ఆలోచించి సాయంత్రానికి చెప్పు'' అంది.

పగలంతా తను అనుకున్నది అవునో...కాదో... అంటూ మధనపడ్డాడు. సాయంత్రానికి కుతూహలంగా ఆమెను చేరాడు. ఆమెతోనే ముందుగా చెప్పించి తన ఊహ కరెక్టో కాదో తేల్చుకోవాలనుకున్నాడు. అదే విషయం చెప్పాడు కావ్యతో. తర్వాత తన మనసులో వాటిని చెప్తానన్నాడు.

''నేను చెప్తే ఏమిస్తావ్?'' అంది కావ్య.

''ఏదడిగినా కాదనను'' సమాధానమిచ్చాడు వినయ్.

''అయితే విను. అన్ని శీర్షికలూ యూత్‌ని ఎడ్యుకేట్ చేసేవే'' అంటూ ''నువ్వు ఏమి ఊహించావో చెప్పు'' అంది కావ్య.

''అయితే నేను ఓడిపోయానా? నేను అనుకున్నవి రెండే. ఒకటి "Aడ్యుకేషన్', రెండు 'అడల్ట్స్ ఓన్లీ కథ' ఈ రెండే'' అన్నాడు వినయ్.

'కరెక్టుగా చెప్పావ్. అయినా నా గిఫ్ట్ ఎందుకు లాస్ కావాలి' అనుకుంది మనసులో కావ్య. కానీ ఆ పేర్లు చెప్పేటప్పుడు వినయ్ కొంచెం సిగ్గుగా వుండటం గమనించింది.

''చూడు వినయ్! ఈ శీర్షికలు ఎంతోమందికి పరిష్కారం చూపించే గొప్ప బాటలు. ఈ విషయాల్లో సిగ్గు వదిలెయ్యాలి'' అంది కావ్య.

''మరి నా గిఫ్టు మాటేమిటి?''

''ఏం కావాలో అడగందే...'' అన్నాడు వినయ్.

''లైట్ ఆఫ చేసి పక్కకి వస్తే చెప్తాను'' అంది కావ్య. తేనెలూరుతున్న తనవైపు వెల్లకిలా పడుకోవడంతో పొంగిన తన ఎదవైపు అతని తదేకమైన చూపును గమనించింది కావ్య.

''ఏయ్! ఏంటా చూపులు'' అంది కావ్య.

తల తిప్పుకున్నాడు వినయ్. ''నువ్వేలాగూ లైట్ ఆఫ చేసేలా లేవు'' అంటూ ఆ నెపంతో పైకి లేచి అతని మీదుగా వంగి లైట్ ఆఫ్ చేయబోయింది.

గదిలో చీకటి పరచుకుంది. అతనిలో ధైర్యం రెట్టింపయింది.

ఆమెతో వున్న చనువు, పెరిగిన సాన్నిహిత్యం, దగ్గరైన శరీరం అతనిలో నిర్భీతిని పెంచాయి. ఆమె కళ్ళలోకి చూశాడు. ఆ కళ్ళలోని వాంఛ అతనికి కవ్వింపుగా మారింది.

''ఇంతకీ నీ కోరిక చెప్పనే లేదు'' మళ్ళీ గుర్తుచేశాడతను. ''వంద ముద్దులు పెట్టాలి'' అంది.

''ఓస్ అంతేగదా!''

పెళ్ళి అన్నా, పెళ్ళామన్నా భయపడిపోయే ఓ బుద్ధూ... మన్మధుడిలా మారిపోయినందుకు ఆమె తృప్తి అనిర్వచనీయమైంది. కౌగిలింత బంధనాన్ని ఛేదించి ప్రక్కకి జరిగింది ఆమె.

''అంతేకదా అంటే కాదు. నా శరీరంపై ముద్దు పెట్టిన చోట మళ్ళీ పెట్టకుండా వంద పూర్తి చేయాలి'' చెప్పిందామె.

ఆలోచనలోపడ్డాడు వినయ్.


''నీకు సాధ్యం కాకుంటే చెప్పు. నేను ట్రై చేస్తాను'' అంది.

అతనిలో ఉక్రోషం పొంగింది. అవకాశం వదులుకునే పరిస్థితిలో లేడు. కౌగిట్లోకి తీసుకుని నుదుటిపై మొదటి ముద్దుతో ప్రారంభించాడు. ఆమె వీణలా మారిపోయింది. అరికాలిపై పెట్టిన చివరి ముద్దుతో ఆమెను పూర్తిగా ఆక్రమించాడతను. అతనిలో అంతులేని ఆవేశం, ఆమెలో ఆనందపు పరవశం. పూతరేకులా వున్న నడుము మడతను మునిపంటితో కొరికాడు. ఆమె పులకరించిపోయింది. కిందకు వెళ్ళి రెండంగుళాల లోతైన నాభిని నాలుకతో స్పృశించాడు. పరవశంతో పొంగిపోయింది. అతని కోరికలోని గాఢతను ఆమె పసిగట్టింది. తనకు కావాల్సిందీ అదే. ఓ పదిహేను నిముషాల తరువాత అలసిపోయిన శరీరాలు సేదతీరుతున్నాయి. మనసులు మాత్రం సాధించిన విజయానికి సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి.

ఆమె తన చేతివేళ్ళను అతని జుట్టులోనికి జొనిపి లాక్కుని గాఢంగా హత్తుకుంది. అతను తన చేతుల్లో ఆమె నడుమును బంధించాడు. అలా ఎంతసేపు ఉన్నారో వాళ్ళకే తెలియదు.

అంతవరకూ చోద్యం చూసిన పున్నమి చంద్రుడికి ఓ తుంటరి మేఘం అప్పుడే అడ్డువచ్చింది. మేఘం వెళ్ళిపోయిన తరువాత చూస్తే ఆ జంట కూడా కన్పించలేదు. అబ్బా రసజ్ఞులే అనుకున్నాడు చంద్రుడు.

'వంద' ఇచ్చి పుచ్చుకోవడంలో నిష్ణాతులైపోయారు వాళ్ళు. ☆



## లారా చిరాకు

**సినిమాల్లో కొన్ని సీన్స్‌లో నటించడానికి హీరోహీరోయిన్లు నెర్వస్‌గా ఫీలవుతుంటారు. కెరీర్‌లోకొచ్చి చాలాకాలమే అయినా సరైన బ్రేక్ లేని ఘన చరిత్ర ఉన్న అమితాబ్ తనయుడు అభిషేక్‌కి ఈమధ్య ఇలాంటి అనుభవమే ఎదురైనట్టుంది. లారాదత్తాతో కలిసి నటించిన 'ముంబైసే ఆయా మేరా దోస్త్'లో లారాని ముద్దుపెట్టుకునే ఒక సీన్‌లో సరిగా నటించలేకపోయాడట. నటులతో చాలా సరదాగా ఉండే లారాతో అభిషేక్ ఇలా ఉండడం దర్శకుడితో పాటూ లారాకి కూడా కొంచెం చికాకు కలిగించిందట. మనసు సరిగా లేక ఇలా జరిగిందా, లారాతో పరిచయం లేకనా అనేది అంతుబట్టడంలేదట.**